సీఎం జగన్‌తోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - జగ్గంపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు అన్నారు. జగ్గంపేట మండలం మన్యంవారిపాలెంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ వైద్యులను గ్రామాలకే తీసుకువచ్చి వైద్య సేవలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సాధారణ చికిత్స వైద్యులతోపాటు స్పెషలిస్ట్ వైద్యులను మీ గ్రామానికి తీసుకువచ్చి చికిత్స అందించనున్నట్టు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రోగులకు మందుల కిట్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, జె కొత్తూరు సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే వైకాపా లక్ష్యం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : అన్ని మౌలిక సదుపాయాలతో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. యు కొత్తపల్లి మండలం కొమరగిరి గ్రామంలో ఎమ్మెల్యే దొరబాబు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. అనంతరం ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం జగన్ పాలన అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెట్టు బత్తిన నాని, మండల వైసిపి అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, కె. శ్రీనివాసరావు, సర్పంచులు కర్రీ చిన్నారావు, ఉమ్మిడి మేరీ జాన్, నక్క మణికంత బాబు, రావి రమేష్, నాయకులు సానా నాగు, మేడిశెట్టి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

30 అడుగుల కొండచిలువ హల్‌చల్

భయం గుప్పెట్లో ఉప్పాడ ప్రజలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల్లో సుమారు 30 అడుగుల కొండచిలువ రాత్రి సమయంలో హల్‌చల్ చేస్తున్నది. ఎక్కడి నుంచి వచ్చిందో, ఎప్పుడు వచ్చిందో తెలియదు కానీ ఉప్పాడ తీర ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుంది. ఉప్పాడ రింగ్ రోడ్డుకు కూతవేటు దూరంలో ఉన్న దళిత కాలనీకి వెళ్లే వీధి రోడ్డుపై ఈకొండచిలువ రాత్రి సమయంలో తిరుగుతుంది. ఇది అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల గంటల సమయంలో బయటకు వస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. గత రెండు రోజుల క్రితం సెకండ్ షో సినిమా చూసి ఇంటికి వెళుతున్న ఒక యువకుడికి కొండచిలువ తారసపడింది. ఆ యువకుడు వెళ్లే ఇంటికి ప్రధాన మార్గంలో కొండచిలువ రోడ్డు దాటడాన్ని గమనించాడు. దీంతో తన దగ్గర ఉన్న మొబైల్ ఫోన్‌తో వెలుగులో ఉన్న ఆ పామును మొబైల్లో చిత్రీకరించాడు. మొబైల్‌లో ఫోటో తీస్తున్న సమయంలో కూడా ఆ పాము ఎటువంటి అలజడి చేయకుండా ప్రశాంతంగా ముందుకు వెళ్లింది. ఆపేటలో పలువురికి కొండచిలువ చాలా సార్లు దర్శనమిచ్చిందని, దాంతో తాము చూసిన విషయాన్ని చెప్పేందుకు భయం పుట్టి ఎవరికి తెలియజేయకుండా తామే మనసులో ఉంచుకున్నామని పలువురు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఆ పరిసర ప్రాంతాల్లో కోడి పిల్లలు, కుక్కపిల్లలు, మృత్యువాత పడటం కోడి తాలూకు వెంట్రుకలు వీధుల్లో కనిపించడంతో కొండచిలువ ఆహారం కోసమే ఈగ్రామాల్లో సంచరిస్తున్నదని పలువురు భావిస్తున్నారు. ప్రజలకు ఎటువంటి హాని తలపెట్టకముందే ఫారెస్ట్ అధికారులు కొండచిలువను బంధించి చర్యలను చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈతకోటలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్ళి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించి ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయాలని వాటిని వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలియచేశారు.

మెగా ఉద్యోగ మేళాను ప్రారంభించిన చిర్ల

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం శ్రీ సంహిత డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ & ట్రైనింగ్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉద్యోగ మేళాను శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో సుమారు 1000 మందికి ఉద్యోగ అవకాశములు కల్పించనున్నారని, ఇక్కడ నిర్వహించే ఇంటర్వ్యూలకు విద్యార్థులు ఎస్ఎస్‌సి/ఇంటర్/డిగ్రీ/పిజి/ఐటిఐ/డిప్లమో/మరియు బిటెక్‌లు కలిగి ఉండాలన్నారు. జీతం రు.12,000 నుండి 40,000 వరకు (ఆయా ఉద్యోగాలను బట్టి) ఉంటుందని తెలియచేశారు.

సభ్యులకు అండగా జనసేన పార్టీ

విశాలాంధ్ర - కొత్తపేట : జనసేన క్రియాశీలక సభ్యుడిగా చేరిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ అండగా ఉంటుందని రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. కొత్తపేట మండలం కండ్రిగ అల్లపల్లి వారి పాలెంకు చెందిన బండారు వెంకటరాజు ఇటీవల ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఆయన కుటుంబాన్ని నాదెండ్ల పరామర్శించారు. మృతికి కారణాలు, కుటుంబ ఆర్థిక స్థితిగతులను అరా తీశారు. అనంతరం మృతుని భార్య శ్రీలక్ష్మికి పార్టీ తరఫున పవన్ కళ్యాణ్ పంపిన ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. వానపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి సత్తిబాబు మృతి చెందడంతో అతని భార్యకు 5 లక్షల రూపాయల చెక్కును నాదెండ్ల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - పి గన్నవరం : ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. నాబార్డ్ రూ.3 కోట్లు నిధులతో పి.గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన అదనపు భవనాలను ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ పి గన్నవరం పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 30 పడకల ఆసుపత్రిని నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనుల ద్వారా 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దామని తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరం ఏఎంసీ చైర్మన్ నక్క కృష్ణవేణి వెంకటేశ్వరరావు, పి గన్నవరం మండల తహసీల్దార్ రవీంద్రనాథ్‌ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు

విశాలాంధ్ర - అమలాపురం : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అత్యంత పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రాథమిక స్థాయి తనిఖీ నిర్వహించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకా వాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి చాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులతో ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణకు సంబంధించిన పురోగతి, మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రాథమిక స్థాయి తనిఖీ గూర్చి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఈనెల 16వ తేది ఉదయం 9 గంటల నుండి ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రాథమిక స్థాయి తనిఖీ బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్లు అనుసంధానించి పనితీరును 12 మంది భారత్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ ఇంజనీర్లతో రాజకీయ పార్టీల ప్రతిని ధుల సమక్షం సీసీ కెమెరాలు నిఘాలో పరిశీలన చేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా బ్యాలెట్ యూనిట్‌లో 16 స్థానాలకు సంబం ధించిన బటన్‌ల పనితీరును పరిశీ లించడం జరుగుతుందన్నారు. సింబల్ లోడింగ్, కంట్రోల్ యూనిట్ పేపర్ సీలింగ్‌లు కూడా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరుగుతుందన్నారు. భారత్ ఎన్నికల సంఘం ఒక్కొక్క ఇంజనీర్‌కు రోజుకు 15 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు తనిఖీ చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. 25 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రాథమిక స్థాయి తనిఖీకి హాజరయ్యే రాజకీయ పార్టీల ప్రతినిధులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఉదయం 9 గంటల నుండి ఈ తనిఖీ ప్రక్రియలో హాజరయ్యేందుకు రాజకీయ పార్టీలు ప్రతినిధులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈనెల 27వ తేదీన ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురితం అవుతుందని ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ కూడా అదే తేదీ నుండి ఆరంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున కామన్ ప్రభాకరరావు, తెలుగుదేశం పార్టీ తరపున అల్లా స్వామి నాయుడు, బిజెపి తరపున డి. రాజేష్, వైఎస్సార్సీపీ తరపున షేక్ అబ్దుల్ ఖాదర్, బీఎస్పీ తరపున కె.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి -ఎస్‌టియు డిమాండ్

విశాలాంధ్ర - కాకినాడ : దీర్ఘకాలిక బకాయిల సాధనకై ఈనెల 20వ తేదీన కాకినాడ కలక్టరేట్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించనున్న ఆక్రందన దీక్షలను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా సిపిఎస్ & జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని, గత రెండు సంవత్సరాలుగా ఆర్జిత సెలవు బకాయిలు, భవిష్యనిధి బకాయిలు(పిఎఫ్), డిఎ కరువు భత్యం, 11వ పిఆర్‌సి బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఇప్పటి వరకు ప్రభుత్వం చెల్లించలేదని తెలిపారు. రాష్ట్ర నాయకులు అనేక పర్యాయాలు రాష్ట్ర జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. ఈ నెల 20వ తేదీన కాకినాడ కలక్టరేట్ ధర్నాచౌక్ వద్ద జరిగే ఆక్రందన దీక్షలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.సంపత్ కుమార్, యు. శ్రీను, పి.రామకృష్ణ, పాలిక సత్యనారాయణ, పి.రామకృష్ణ, కె. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు ఎక్కడ?

మొక్కలు నాటుతున్నారు... పట్టించుకోవడం లేదు

విశాలాంధ్ర - జగ్గంపేట : కోట్లాది రూపాయలు వెచ్చించి నాటిన మొక్కలకు సస్యరక్షణ చర్యలు కరువయ్యాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక చోట్ల వివిధ రకాల మొక్కలను నాటుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఈ పథకం ద్వారా మొక్కలను నాటుతున్నారు కానీ వాటికి సస్యరక్షణ చర్యలు తీసుకోవడం లేదు. అధికారుల లెక్కల్లో మాత్రం లక్షల్లో మొక్కలు నాటినట్లు ఉంటుంది. కానీ కొన్ని రోజులు పోయిన తర్వాత నాటిన మొక్కల స్థానానికి వెళితే అక్కడ మొక్కలు కనిపించవు. అదే తరహాలో జగ్గంపేట జగనన్న కాలనీ రోడ్లకు ఇరువైపులా గత నెల రోజుల క్రితం కొబ్బరి మొక్కలను నాటారు. వాటికి సస్యరక్షణ చర్యలు తీసుకోకపోవడంతో అవి చాలావరకు చనిపోయాయి. ఉపాధి హామీ సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం, వాటికి సస్యరక్షణ చర్యలు తీసుకోకపోవడమే అవి చనిపోవడానికి కారణమని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీ అధికారులు స్పందించి నాటిన మొక్కలకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు.

గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా జగన్మోహన్‌రెడ్డి కృషి

విశాలాంధ్ర - గోపాలపురం : వైకాపా ప్రభుత్వం గ్రామీణ ప్రాంత అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నదని గ్రామ సర్పంచ్ బొమ్మిన నాగమణి నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని కరగపాడు గ్రామం బుచ్చిపాలెంలో నందిగూడెం, గుడ్డిగూడెం గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గానికి సుమారు 250 మీటర్లు పొడవు సిమెంట్ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బొమ్మిన నాగమణి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి పాత్రికేయులతో మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల క్రితం నుండి అపరిష్కృతంగా ఉన్న రోడ్డుకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా పరిష్కారం లభించిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ పల్లె ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.

పేదవాడి ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - రాజానగరం : ప్రతి ఒక్క పేదవాడి ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని మార్కెట్ యార్డు కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆనదాసు సాయిరాం అన్నారు. మండలంలోని ముక్కినాడ గ్రామంలో ఎంపిడివో బి.రామారావు అధ్యక్షతన బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సైతం ఉన్న ప్రజలకు వారి గ్రామంలోనే ఫ్యామిలీ వైద్యులు వైద్య సేవలను అందించటం అనే గొప్ప కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మజ్జి పైడిరాజు,రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రదాన వైద్యులు డాక్టర్ టి.రవి కుమార్, ఏవో సుబ్రమణ్యం, డిటి సునీత,సచివాలయం సిబ్బంది, అశ వర్కర్లు,రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించండి

విశాలాంధ్ర - తాళ్లపూడి : విజయ దశమి సెలవు ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న బకాయిలు పీఆర్సీ, డి.ఏ లు, వైద్య బిల్లులు, సిపీయస్ కాంట్రిబ్యూషన్ల ను చెల్లించమని ఉద్యోగుల పక్షాన జే.ఏ.సి చైర్మన్ జోడాల వెంకట్ ఓ ప్రకటన లో కోరారు. జి.వో ఆర్. టి 2047 ద్వారా 24 వ తేదీన సెలవు ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియ జేసారు. దసరా కు పెండింగ్ లో ఉన్న 2 డి.ఏ లను ప్రకటిస్తే ఉద్యోగులలో దసరా సంతోషం ఉంటుంది అని జోడాల వెంకటేశ్వర రావు అన్నారు. ప్రభుత్వం చేసే ప్రకటన పట్ల ఉద్యోగులు ఎంతో ఆశతో ఉన్నారని, వీరి ఆశలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని జోడాల కోరారు

గురుకులాల్లో ఎమ్మెల్సీ కుడుపూడి తనిఖీలు

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గురుకుల బాలుర, బాలికల వసతి గృహాలను బుధవారం ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు పరిశీలించారు. ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం మహిళ వసతి గృహ ప్రిన్సిపల్ నీలిమతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ హాస్టల్లో పని చేస్తున్న స్వీపర్ మరియమ్మ తొలగింపు విషయంపై విద్యార్థులు కలెక్టరేట్ వద్ద ప్రిన్సిపల్ పై చేసిన ఆరోపణలపై ఎమ్మెల్సీ అడిగి తెలుసుకున్నారు. బాడీ మసాజ్ అంటూ విద్యార్థినిలు చేసిన ఆరోపణలు అవాస్తమని నీలిమ అన్నారు. కొందరు కావాలని తనపై నిందలు వేస్తున్నారని అన్నారు. బాలుర వసతి గృహ ప్రిన్సిపల్ శ్యాంబాబుతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్సీ తెలిపారు. ఎమ్మెల్సీ వెంట కుడిపూడి త్రినాథ్. కడలి దుర్గా కృష్ణ యనమదల కరుణాకర్ తదితరులు ఉన్నారు.

సూరంపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి, ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వైద్య శిబిరంలో సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, సర్పంచ్ మారిశెట్టి గంగాభవాని, జిల్లా జనరల్ సెక్రెటరీ పోసిన బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని గత నాలుగున్నర ఏళ్లలో వైయస్సార్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముందుగా నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్, వైసిపి మండల కన్వీనర్ పంచాది వీరబాబు, జెసిఎస్ మండల ఇన్చార్జ్ రామిశెట్టి చినబాబు, వైస్ ఎంపీపీ లోండ రత్నకుమారి బాబు, ఎంపీటీసీ పిల్లా చిన్న, దేవా లక్ష్మణ, దేప వీరబాబు, నానిపల్లి చంటి, పిఆర్ జెఈ నాగేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెంకట త్రివిక్రమ్‌ను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం రామవరం ఎన్ఎమ్ఆర్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి దాస్యం వెంకట త్రివిక్రమ్ చంద్రయాన్ - 3 సక్సెస్ అవ్వాలని కోరుకుంటూ గత నెలలో మూడు రోజులు కష్టపడి చీరలకు ఉపయోగించే సుమారు రెండు లక్షల 40 వేల 990 స్టోనులతో చంద్రయాన్ 3 ప్రాజెక్టును రూపొందించడం జరిగింది. వాటిని కొన్ని వరల్డ్ రికార్డ్స్ కి పంపగా వారు అభినందించి ఇటువంటి ప్రాజెక్టు అతి తక్కువ సమయంలో తయారు చేసినందుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఫేమస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, మార్వలెస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో స్థానం కల్పించి వాటి సర్టిఫికెట్స్, మెమెంటోలను కొరియర్ ద్వారా పంపించి శుభాకాంక్షలు తెలిపినట్లు డ్రాయింగ్ టీచర్ మందపల్లి సత్యానందం తెలిపారు. విద్యార్థికి శిక్షణ ఇచ్చిన గురువు సత్యానందం ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ బహుమతులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి,మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సత్తిరెడ్డి చేతులమీదుగా అందించి విద్యార్థి త్రివిక్రమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తుందని సర్పంచ్ పెంటపాటి శ్యామల వెంకట్రావు, ఎంపీటీసీ చంద్రు సునీత అన్నారు. మోదుకూరు గ్రామ సచివాయం పరిధిలో తహశీల్దార్ ఐపీ శెట్టి, ఎంపిడివో కె జాన్ లింకన్, గ్రామ కార్యదర్శి కె మోక్షంజలి ఆధ్వర్యంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు ఈ మౌళి, పి వసంతలక్ష్మి, అరుణ, షమీ ఉన్నీసా, ఆర్ మల్లిఖార్జున్, పి భవానీ శంకర్, సువర్చలాదేవి, శిరీష పాల్గొని 348 మందికి మెరుగైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రోగులకు 105 రకాల మందులను ఉచితంగా అందజేశారు. కంటి వైద్య నిపుణురాలు పి. శ్రీలక్ష్మి సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ల జోళ్ళు అందజేశారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పేదల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్యసురక్ష

విశాలాంధ్ర-దేవరపల్లి : పేదల ఆరోగ్య సంక్షేమం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. దేవరపల్లిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ కడిమి వీర కుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ గ్రామాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. నిపుణులైన డాక్టర్లతో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అంతకుముందు వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను ఎమ్మెల్యే తలారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపీపీ కెవికె దుర్గారావు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, తహసీల్దారు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అరుణకుమారి

విశాలాంధ్ర-కొవ్వూరు : తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన అరిగెల అరుణ కుమారి మొదటిసారిగా మర్యాద పూర్వకంగా మాజీ శాసనమండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగురుద్రరాజును కలసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వహక అధ్యక్షురాలు, కోస్తా జిల్లాల పర్యవేక్షకులు సుంకర పద్మశ్రీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా నుండి వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యాన్ని పారబోసిన ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర-కొవ్వూరు : ఈ చిత్రంలోని దృశ్యం చూశారా.. ఏమిటి మద్యం బాటిళ్లను నేలపాలు చేస్తున్నారని అనుకుంటున్నారా... అయితే మీరు వివరాల్లోకి వెళ్లాల్సిందే.. ఈ దృశ్యం బుధవారం సాయంత్రం కొవ్వూరు బస్టాండ్ వద్ద ఉన్న బ్రాందీ షాపు ముందు జరుగుతున్న దృశ్యం. అసలే బస్టాండు ఆపై పక్కనే రిక్షా స్టాండు ఉండడంతో రిక్షా సోదరులతో పాటు పలువురు అక్కడకు చేరడంతో విషయం ఆసక్తికరంగా మారింది. ఇంతకీ జరిగిందేమిటంటే డేట్ దాటిన మద్యం బాటిళ్లను విక్రయించలేక ఎక్సైజ్ అధికారులు స్థానిక విఆర్‌ఓ తో కలిపి సైడ్ కాలువలోకి పారబోశారు. ఈ విషయమై ఎక్సైజ్ ఎస్సై టివి సత్యనారాయణను వివరణ కోరగా ఆయా కంపెనీల నుంచి వచ్చిన స్టాక్‌ను షాపులకు సరఫరా చేసామన్నారు. అవి కొనుగోలు అవ్వక నిల్వ ఉండిపోయాయని, దీంతో ఎక్స్‌పైరీ డేట్‌కు వచ్చేసాయని అందువల్లే విఆర్‌ఓ సమక్షంలో డ్రైన్ లోకి పారబోసినట్టు తెలిపారు. ఖాళీ సీసాలను ఆయా కంపెనీలకు పంపించి రికవరీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో 480 మందికి పరీక్షలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని కె సావరంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 480 మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నార్ని రామకృష్ణ, నాయకులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మంచాల సత్యనారాయణ, బసవ శ్రీనివాస్, సకినాల రామకృష్ణ, కాకర్ల పాండు రంగారావు, బసవ రామకృష్ణ సత్యనారాయణ, బసవా రమణారావు, మీసాల సతీష్, పుప్పాల సత్యనారాయణ, తహసీల్దార్, ఎంపీడీవో, ఈ ఓ పి ఆర్ డి, పంచాయతీ కార్యదర్శి ఎండి హసన్ జానీ, పీహెచ్‌సి వైద్యాధికారి, ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు స్థలాలు పంపిణీ చేయాలని టిడిపి, జనసేన డిమాండ్

విశాలాంధ్ర -పెరవలి : ఖండవల్లి గ్రామంలో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పంపిణీపై మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పెరవలి మండల తెదేపా అధ్యక్షులు అతికాల కృష్ణమ్మ మాట్లాడుతూ చాలా మంది అర్హులైన నిరుపేదలకు ఇప్పటి వరకు కేటాయించిన స్థలాలు ఎక్కడ ఉన్నది తెలియజేయలేదని అన్నారు. కొంతమంది దగ్గర డబ్బులు తీసుకుని పట్టాలు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా లబ్ధిదారులకు వారికి స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భూపతిరాజు రవివర్మ, గ్రామ సర్పంచ్ పులిదిండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాజేశ్వరికి అభినందనలు

విశాలాంధ్ర-పెరవలి : పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన సలాది శ్రీ రాజేశ్వరి 2024వ సంవత్సరానికి గాను లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తణుకు బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్‌గా అమెరికాలో జరిగే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా బుధవారం రాజమండ్రిలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ఎల్ఐసి ఉన్నతాధికారులు ఆమెను అభినందించారు. తణుకు బ్రాంచి నుండి 2024వ సంవత్సరానికి గాను ఎండిఆర్టి సాధించిన ఏకైక ఏజెంట్ గా నిలిచిన సలాది శ్రీ రాజేశ్వరికి చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా వ్యవహరిస్తున్న ఆమె తండ్రి సలాది ఉదయభాస్కరరావును ముఖ్య అతిథి రిటైర్డ్ సీనియర్ డివిజన్ మేనేజర్ మోటివేటర్ జె.సుందర రాజన్ ఎల్ఐసి రాజమండ్రి సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రసాదరావు మార్కెటింగ్ మేనేజర్ కళ్యాణ్ మేనేజర్ సేల్స్ బి. శ్రీనివాస్, క్లియా మేనేజర్ ఆనంద్ షీల్డ్, మెమెంటో తో సత్కరించారు.

గ్రామస్థాయి నుంచి జనసేన పటిష్టం

విశాలాంధ్ర-దేవరపల్లి : గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని మరింత పటిష్టం చేసి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్తామని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి డి. సువర్ణ రాజు అన్నారు. దేవరపల్లి మండల జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం దేవరపల్లి పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ ఎంతో చిత్తశుద్ధితో పవన్ కళ్యాణ్ ప్రజలకు మరింత సేవ చేయాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీని స్థాపించారని తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో సొంత బలంతో జనసేన పోటీ చేయటానికి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాట్నం గణేష్, జనసేన పార్టీ సీనియర్ నేతలు అనిశెట్టి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

విశాలాంధ్ర-వీరవాసరం: ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, గత నాలుగేళ్ల పాలనలో 98 శాతానికి పైగా హామీలను అమలు చేశామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని

జోన్నలపాలెం -2, మడుగుపోలవరం లంక గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి గత నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి లక్ష నుండి 5 లక్షల వరకు లబ్ధి జరిగే విధంగా నవరత్న పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ఇంటింటికి సంక్షేమం, వాడవాడల అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. భీమవరం నియోజకవర్గంలో సుమారుగా 15 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు ఇచ్చినట్టు తెలిపారు. ఎక్కువ శాతం మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు జరుపుకుంటున్నారని, ఇళ్ల స్థలాలు పొందిన మిగిలిన వారు కూడా త్వరితగతిన గృహాలు నిర్మించుకుని సొంతింటి కలను నిజం చేసుకోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్, పార్టీ మండల కన్వీనర్ కడల ధర్మారావు, సర్పంచ్ లు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖననం చేసేందుకూ కష్టాలేనా?

అడవిలా మారిన మార్టేరు శ్మశాన వాటిక

విశాలాంధ్ర - పెనుమంట్ర: ఎంతటి వాడైనా.... ఎంత గొప్పగా జీవించినా కడకు కైలాసగిరికి చేరాల్సిందే. ఆ ప్రాంతానికి ఎంతో విశిష్టత ఉంది. అలాంటి స్మశాన వాటికల అభివృద్ధికి పథకాలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో స్మశాన వాటికలో కాలు

మోపే పరిస్థితి కనిపించడం లేదు. తుప్పలు, పచ్చగడ్డి, పేరుకుపోయి అడుగు పెట్టేందుకు వీలు లేకుండా ఇబ్బందుల నడుమ దళిత స్మశానవాటికలు దర్శనమిస్తున్నాయి. ఎస్సీ స్మశాన వాటికల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్, ఎస్సీ సబ్ప్లై నిధులు ఉన్నప్పటికీ పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎవరైనా చనిపోతే ఖననం చేసేందుకు అష్ట కష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్మశాన వాటికల అభివృద్ధి, వాటి నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం తీసుకుని ఇబ్బందులు తొలగించాలని దళితులు, దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అడవిలా మారిన మార్టేరు స్మశాన వాటిక అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడవలసి ఉంది.

సామూహిక కుంకుమ పూజలు

విశాలాంధ్ర - నిడమర్రు: దసరా మహోత్సవాల్లో భాగంగా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామ దేవత శ్రీ వడలమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయాన్ని నగదుతో అలంకరించారు. ఆలయం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈనెల 20వతేదీ శుక్రవారం మూలా నక్షత్రం అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిస్తారు. ఆరోజు పిల్లలతో సరస్వతి పూజ నిర్వహించనున్నట్టు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంకు పుల్లయ్య తెలిపారు.

వంగ సూరన్నను పరామర్శించిన జనసేన ధర్మరాజు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం గ్రామ వాస్తవ్యులు వంగ సూరన్న తల్లి వంగ మంగతాయారు ఇటీవలే మరణించారు. బుధవారం వారి కుటుంబసభ్యుల్ని కలిసి ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పత్సమట్ల ధర్మరాజు

పరామర్శించారు. ఆయనతో పాటు తోట శ్రీను,తానేటి జోగేశ్వరరావు, వడ్లమూడి రాంబాబు,చంటి, నేపల లోకేష్,బాలు, గ్రామ జనసైనికులు,తదితరులు పాల్గొన్నారు.

వావిలాల దంపతులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తణుకు: శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక పాతూరు పిల్లకాలువ గట్టున గల పుంతల ముసలమ్మ అమ్మవారికి బుధవారం వావిలాల వెంకట రమేష్, సరళాదేవి దంపతుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం

భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మావిలాల పవన్ కుమార్, శాంతి ప్రసన్న దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని పూజలు

విశాలాంధ్ర -కొయ్యలగూడెం : తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్ర బాబు జైలు నుండి త్వరగా విడుదల కావాలని కోరుతూ మండలంలో దిప్పకాయలపాడు గ్రామంలో నిమ్మగడ్డ రాంబాబు ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో 108

కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలను నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, యనమదల ప్రసాద్, గెడా గెరటయ్య, పారేపల్లి రామారావు, తోట వీరబాబు, కాకర్ల శేషు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శేషారత్నం, కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ, గెడ నాగబాబు, బొమ్మ నాగ గంటలయ్య, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పారేపల్లి పవన్, గంగుల నాగు, లీలా కృష్ణ తేజ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి క్షేత్రంలో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర -కైకలూరు : మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానంలో నాల్గవ రోజు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవములు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శ్రీ

అమ్మవార్లకు నూతన వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ, గులాబీ పుష్పార్చన, లలిత సహస్ర నామ కుంకుమ పూజ మొదలగు విశేష పూజలు భుజబలపట్నం వాస్తవ్యులు ముదునూరి వెంకట శ్రీనివాసరాజు, నాగజ్యోతి గార్లచే ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీ పేటేటి పరమేశ్వర శర్మ అధ్వర్యంలో జరిపించి వారికి శేషవస్త్రములు సత్కరించి అనంతరం తీర్థ ప్రసాదములు అందచేసినారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారని భక్తులు, భవానీలు, అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుని మొక్కుబడులను చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఒక చేత్తో ఇచ్చి...మరో చేతితో లాక్కుంటున్నారు

విశాలాంధ్ర - పాలకొల్లు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో కుటుంబాలన్నీ చితికిపోయాయని, మహిళల్లో సంతోషమే లేకుండా పోయిందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. బుధవారం ఆయన పాలకొల్లు లో మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వం

పేరుకు పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కుంటుందని, ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఒక చేత్తో ఇచ్చి, మరో చేత్తో లాక్కుంటున్నారంటూ విమర్శించారు.

త్వరలో కమాండ్ కంట్రోల్ సెంటర్ పునరుద్ధరణ

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : స్మార్ట్‌సిటీ పర్యవేక్షణలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ)ను త్వరలోనే పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్మార్ట్‌సిటీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో, నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహా రావు చెప్పారు. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన ఐసీసీసీని పునరుద్ధరించే అంశంపై బుధవారం సాయంత్రం తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూ.98 కోట్ల వ్యయంతో అత్యంత

ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌సెంటర్ నిర్వహణ చేసేందుకు మూడు ఏజన్సీలతో మాట్లాడామన్నారు. ఇందులో ఒక ఏజన్సీని ఎంపిక చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. బెంగుళూరు, పరిదాబాద్, గురుగామ్ వంటి స్మార్ట్‌సిటీలలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లను కూడా ఓ సంస్థ సమర్థవంతంగా నిర్వహిస్తోందని, ఇక్కడ కూడా ఆ సంస్థకు అప్పగించే అంశంపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. స్మార్ట్ సిటీ నిబంధనల మేరకు సంబంధిత సంస్థతో చర్చించాలని ఆయన అధికారులకు సూచించారు. సాధ్యమైనంతత్వరగా ఐసీసీసీ పునరుద్ధరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్‌సిటీ ఎస్ఈ పి వెంకట్రావు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అయ్యప్పమాల ధారణ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు,దక్షిణపు వీధిలో వేంచేసియున్న శ్రీ మార్కండేయ ఓంకార విశ్వేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి వార్ల దేవస్థానంలో బుధవారం ఏలూరు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అయ్యప్ప మాల ధారణ ధరించారు. అయ్యప్ప మాల దారణ తీసుకున్న అనంతరం అర్చకులు కందుకూరి వెంకట కన్నబాబు, కందుకూరి వాసుదేవ శర్మ అధ్వర్యంలో కలెక్టర్

ప్రసన్న వెంకటేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత శ్రీ అయ్యప్ప మాలధారణ తీసుకోవటానికి ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్‌కు ఆలయ చైర్మన్ కె. జనార్దన్ రావు,స్థానిక కార్పొరేటర్ కర్రీ శ్రీను,ఈవో డి శంకర్రావు, ధర్మకర్తలు కె. సాయి, డి. కమల, టి.రమేష్, ఎం.గంగాధర్‌రావు, బుచ్చిరాజు, తహశీల్దార్ సోమశేఖర్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం గురుస్వామి తడికిమళ్ళ ప్రసాద్ సమక్షంలో ఆలయ అర్చకులు కందుకూరి వెంకట కన్నబాబు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు సంప్రదాయబద్ధంగా శ్రీ అయ్యప్ప మాలధారణ ధరింపచేశారు.

నేడు అమృత కలస యాత్ర

విశాలాంధ్ర -కొయ్యలగూడెం : అమృత కలశ యాత్ర ర్యాలీ గురువారం కొయ్యలగూడెం పట్టణంలో ఎంపీపీ గంజిమల రామారావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బేబీ శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల నుండి సేకరించిన అమృత కలశంలోని మట్టిని, బియ్యాన్ని ఒక కలశంగా చేసి జాతీయ పతాకములతో ర్యాలీ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, మండల పరిధిలో ఉన్న అధికారులు, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామ సచివాలయాల సిబ్బంది,వాలంటీర్లు పాల్గొనాలన్నారు.

చిన్నంపేటలో బాబుతో నేను

విశాలాంధ్ర - చాట్రాయి : చిన్నంపేటలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అత్తులూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెదేపా చిన్నంపేట గ్రామ కమిటీ బాబుతో నేను

కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కక్షతో అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని నాశనం చేసాడన్నారు. 36 కేసుల్లో 11 చార్జీ షిట్ లు అదనపు చార్జీ షిట్ లు రూ.46 వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్ 10 సంవత్సరాలుగా బైలు మీద తిరుగుతున్నాడని గుర్తుచేసారు.ప్రతి శుక్రవారం ఏసీబీ కోర్టులో హాజరవాల్సి ఉన్న తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని వాయిదాలు వేస్తూ పబ్బం గడుపుతున్నా రన్నారు. చేయని నేరానికి చంద్రబాబుని అరెస్టు చేసి జైల్లో కనీస వసతులు కూడా కల్పించకుండా ఆయన ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మరిడి చిట్టిబాబు సీనియర్ నాయకులు పుచ్చకాయల నోబుల్ రెడ్డి మందలపు జగదీష్ చిన్నంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నం పుల్లయ్య అప్పారావు బాజీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమం ద్వారా పేదలందరూ ఉచితంగా వైద్య సేవలు అందుకునే అవకాశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ కల్పించారని శాసనసభ్యులు జ్యోతుల

చంటిబాబు అన్నారు. కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో మండల అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి చంటిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా అంగన్వాడీ సిబ్బంది గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఏర్పాటు చేసిన పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చేతుల మీద బాలమృతం కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల రామస్వామి, కిర్లంపూడి ఎంపీపీ తోటరవి, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైస్ ఎంపీపీ బొద్దేటి గణపతి తదితరులు పాల్గొన్నారు.

వెలగదుర్రులో బాబుతో నేను

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రారంభించిన బాబుతో నేను కార్యక్రమం మండలంలోని వెలగదుర్రులో నిడదవోలు నియోజకవర్గ టిడిపి

ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత గ్రామంలో రచ్చబండ నిర్వహించి, ప్రజల సంఘీభావం కొరకు ఇంటింటికి నాయకులు తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసు, యువత, అభిమానులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి మండల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గా రావు వెల్లడించారు. దేవరపల్లి మండల

పరిషత్తు సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది.సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. దేవరపల్లి మండల పరిషత్‌లో అన్ని గ్రామాలలోనూ దాదాపు సిసి రోడ్లు నిర్మించామని ఎంపీపీ దుర్గారావు వెల్లడించారు. ఇందిరమ్మ కాలనీలో సిమెంట్ రోడ్లు నిర్మించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. తహసీల్దారు రామకృష్ణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల్లో లేని విధంగా రెవెన్యూలో అనేక విప్లవాతకమైన మార్పులను ప్రభుత్వం తీసుకొని వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

గాజాపై ఇజ్రాయిల్ సైనిక దాడిని నిలిపివేయాలి

విశాలాంధ్ర- రాజ్యమహేంద్రవరం రూరల్ : గాజాపై ఇజ్రాయిల్ సైనిక దాడిని నిలిపివేయాలని, యు.ఎన్.ఓ తీర్మానం ప్రకారం పాలస్తీనా భూభాగాల నుండి ఇజ్రాయెల్ వైదొలగాలని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి

తూర్పుగోదావరి జిల్లా నాయకులు ఏ వి రమణ డిమాండ్ చేశారు. అక్టోబర్ 16, 17 తేదీలలో సాగుతున్న రాష్ట్ర వ్యాపిత నిరసన ప్రదర్శనల కార్యక్రమంలో భాగంగా ఈరోజు గోకవరం బస్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మ వద్ద నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ప్రజలనుద్దేశించి ఏవీ రమణ, కే జోజి మాట్లాడుతూ తమ మాతృభూమి కోసం పోరాడుతున్న పాలస్తీనా ప్రజల అధికార సంస్థ " హమస్ " తమ పోరాటం బతికే ఉందని ఎలుగెత్తి చాటేందుకు అక్టోబర్ 7న దురాక్రమణ దారైన ఇజ్రాయెల్‌పై చేసిన దాడిని సాకుగా తీసుకుని, ఇజ్రాయెల్ అమెరికా పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల మద్దతుతో గాజాలో నివసిస్తున్న పాలస్తీయన్లకు సామూహిక శిక్ష విధించేందుకు బాంబు దాడులకు తెగబడిందన్నారు. ప్రజాస్వామిక వాదులు న్యాయాన్ని,శాంతిని ప్రేమించే ప్రజలు ఖండిస్తూ పాలస్తీనియన్లకు అండగా నిలవాలని కోరారు. నగర నాయకులు డి శ్రీనివాసరావు, వాసంశెట్టి భద్రం, కే అప్పల రాజు, సిహెచ్ సతీష్, తూర్పుగోదావరి జిల్లా కేసరి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీను, అప్పారావు, రాంబాబు,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్

విశాలాంధ్ర - మండపేట : మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని బోటనీ, జువాలజీ విభాగంలోని విద్యార్థులను వివిధ రకాల గ్రూపులుగా

విభజించారు. కొర్రలు, రాగులు, సజ్జలు, ఊదలు, వరిగెలు, సాములు, అరికెలతో విద్యార్థులు దాదాపు 30 రకాల వివిధ వంటకాలు తయారు చేశారు. వీటిలో రాగిసంగటి, సజ్జల చపాతి, సామల బిర్యానీ, సామల పులిహోర, కొర్రల ఫ్రైడ్ రైస్, ఊదల టిక్కీ కొర్రల బిర్యానీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటిని కళాశాల సిబ్బంది, విద్యార్థులు రుచి చూశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకేవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ నిర్ణేత బృందాలను ఏర్పాటు చేశారు. మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని వృక్షశాస్త్రం విభాగ అధ్యాపకులు చాపల అభినయ్, జంతుశాస్త్ర అధ్యాపకులు అరికెంటి ఆనంద్‌రావు సంయుక్తంగా నిర్వహించారు.

సూర్యకిరణ్‌ను అభినందించిన కరణం సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - శంఖవరం : జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మేడిశెట్టి సూర్యకిరణ్‌ను నియమిస్తూ మంగళవారం ఆదేశాలు వచ్చినట్లు కరణం సుబ్రహ్మణ్యం తెలిపారు. మేడిశెట్టి సూర్యకిరణ్ మెగా ఫ్యామిలీ అభిమాని కొణెదల చిరంజీవి, నాగబాబు, పవన్ కళ్యాణ్, రామచరణ్ తేజ్, అల్లు అర్జున్ అభిమానిగా గతంలో మెగా ఫ్యామిలీకి సంబంధించిన అభిమానసంఘాలలో అనేక స్థాయిలలో సమర్థవంతంగా పదవులను నిర్వహించారు. జిల్లా

చిరంజీవి యువత అధ్యక్షులుగాను, రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శిగాను, మెగా ఫ్యామిలీ మీద అభిమానంతో అనేకసార్లు చిరంజీవి, పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కరోనా సమయంలో ఉచితంగా జిల్లా స్థాయిలో ఆక్సిజన్ అందజేత, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్య కిరణ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా శ్రీ దుర్గాదేవి నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - మామిడికుదురు : శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరం మల్లాయి పాలెంలోని శ్రీ సీతా రామ మందిరం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శ్రీ అన్నపూర్ణదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవార్లను శాకాంబరీ దేవిగా భావించి కూరగాయలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక

పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలులో బాగంగా ఈ నెల 20వ తేదీన ఆలయం వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ తగు ఏర్పాట్లు చేశారు.

ఆరోగ్య సురక్షలో 604 మందికి వైద్యం

విశాలాంధ్ర-పెరవలి : పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పెరవలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కాచర్ల సీతారాం ప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా భావించి ఆరోగ్య సురక్ష

కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అవసరమైన ప్రతీ ఒక్కరు ఈఅవకాశాన్ని వినియోగించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో 604 మంది పాల్గొన్నారని, 20 మందిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేసినట్టు కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తేజశ్రీ తెలిపారు.

నివాసయోగ్యంగా లేని ఇళ్ల స్థలాల పరిశీలన

విశాలాంధ్ర - గోపాలపురం : గోపాలపురంలో వడ్లవాని చెరువు వద్ద ఇచ్చిన జగనన్న ఇళ్ల స్థలాలు నివాస యోగ్యంగా లేవని గ్రామస్థులు, లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కే మాధవిలతకు ఫిర్యాదు చెయ్యగా.. కలెక్టర్ ఆదేశాల మేరకు గనులు, భూగర్భ శాఖ సాంకేతిక నిపుణులు విగ్నేష్ తన బృందంతో కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. సర్వే నంబర్

126/1ఎ 5 ఎకరాల 50ట్లులో 2020వ సంవత్సరంలో 189 మంది లబ్ధదారులకు పట్టాలు ఇచ్చిన సంగతి విధితమే. అప్పటి నుంచి ఈ స్థలం నివాస యోగ్యానికి అనుకూలంగా లేదని ఇల్లు నిర్మించుకోవడానికి రాతి ప్రదేశం కావడంతో అనుకూలంగా ఉండదని స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు, లబ్దిదారుల ఆలోచన మేరకు పట్టుబట్టడంతో ఫలితం లభించకపోయినప్పటికీ ఆ ప్రతి ప్రజాప్రతినిధితో పాటు మరికొందరు ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే తలారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లగా ఎమ్మెల్యే చొరవతో స్థానిక తహసిల్దార్ అభ్యర్థన మేరకు బుధవారం మైన్స్ శాఖ సాంకేతిక నిపుణుల బృందం పరిశీలించి నివాసయోగ్యంగా లేదని అందరి అభిప్రాయాలను సేకరించి నివేధికను ఉన్నతాధికారులను పంపిస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల సమక్షంలో మూడు చోట్ల జేసీబీతో మట్టి నమునాలను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు విగ్నేష్ తెలిపారు. అనంతరం మండలంలోని రాజంపాలెం గ్రామంలోని మాధవాయకొండ పై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. మాధవాయి కొండ అక్రమ మట్టి తవ్వకాలు జరిగాయని వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. డీ టీ. కృష్ణ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు,సర్వే బృందం రవి, ప్రజా ప్రతినిధులు కూసం రామ్మోహన్ రెడ్డి, ఏస్కె వలి, దాసరి కుటుంబరావు, కప్పల వరలక్ష్మీ, గెల్లా శ్రీను, వింజమూరి సుబ్బారావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతున్న తరుణంలో తమ నేతలను అక్రమ అరెస్టులు చేసి తమ ఉద్యమాలు ఆపలేరని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. మండలంలోని సంపత్ నగరం గ్రామంలో బుధవారం జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో బొడ్డు వెంకట రమణ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబును ఇరికించిన తీరును ప్రజలకు వివరించడానికి బాబుతో నేను అనే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు,జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కందుల బాబు రాయుడు,నాయకులు బచ్చు ప్రసాద్,కొల్లం రత్నం, బత్తుల త్రిమూర్తులు,నూనె వెంకన్న, మద్దిరెడ్డి వెంకటేశ్వరరావు,చిత్రిప్రోల్ల పద్దరాజు, సోడసాని త్రిమూర్తులు,కొనే చిన్నబాబు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో "రోబో ఫెస్ట్-2023"

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రోబో టెక్నికల్ రేస్ ఈవెంట్ "రోబో ఫెస్ట్ -2023" నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో రోబో ఫెస్ట్-2023 ఘనంగా నిర్వహించారు.

ఈ ఈవెంట్‌లో రోబో రేస్ జరిగింది. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ టెక్నికల్ ఈవెంట్‌కు 15 కళాశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 32 రోబోలతో రేస్ నిర్వహించి తమ సత్తా చాటుకున్నారు. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థనాగీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖపట్నంకు చెందిన డేటా ప్రో కంప్యూటర్స్ సీనియర్ లీడ్ బీవీ రాజు మాట్లాడుతూ ఎ అనే అక్షరం యాపిల్‌కు కాదు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని సూచిస్తుంది అని అన్నారు. ఏఐ ప్రస్తుత ప్రపంచ దృష్టాంతాన్ని ఎలా మారుస్తుందో కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన రోబోటిక్స్ క్లబ్ ఫౌండర్, ఫ్యాకల్టీ అడ్వైజర్ పిజె కృష్ణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు తమ రోబోలతో పోటీలో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు డాక్టర్ నాయుడు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇన్చార్జిమూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎస్ఎన్ కుమార్, ఏఐ డీన్ సిద్ధార్థ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తోట విజయాన్ని కాంక్షిస్తూ టన్నుపూలతో పూజలు

విశాలాంధ్ర - మండపేట : పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వీరాభిమాని, ప్రధాన అనుచరుడు అంజూరి శ్రీనివాస్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మండపేట నియోజకవర్గంలో భారీ విజయంతో ఎమ్మెల్యేగా గెలిచి అనంతరం ఏర్పాటయ్యే జగన్ ప్రభుత్వంలో

మంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలని కాంక్షిస్తూ ఆయన సతీమణితో కలిసి శ్రీవిజయదుర్గ అమ్మవారికి టన్ను పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు పాటిమీద వున్న ఆలయంలోని అమ్మవారిని ఆయన చామంతి, బంతి వంటి వివిధ రకాలైన టన్ను పువ్వులతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మకు ఆయన 100 కేజీల బియ్యాన్ని అందజేశారు.

క్రోమా వార్షిక 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర-ఏలూరు: టాటా ఎంటర్‌ప్రైజ్ అయిన క్రోమా, తమ వార్షిక , భారీ 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' ప్రచారం తో తిరిగి వచ్చింది. క్రోమా స్టోర్స్ మరియు క్రోమా వెబ్‌సైట్ క్రోమా డాట్ కామ్ అంతటా గృహోపకరణాలు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్‌లు మరియు మరిన్ని విభాగాలలో డీల్‌లు మరియు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆఫర్‌లు 25 అక్టోబర్ 2023 వరకు అందుబాటులో ఉంటాయి. అదనంగా, జీవితకాలంలో ఒకసారి మాత్రమే అన్నట్లుగా , క్రోమా నుండి కొనుగోలు చేసే కస్టమర్‌లు స్టోర్‌లలో లక్కీ డ్రా ద్వారా కిక్ ఈ వీ ద్వారా ఎలక్ట్రిక్ బైక్‌లను గెలుచుకునే అవకాశం ఉంది. క్రోమా రాష్ట్రవ్యాప్తంగా 13 ప్లస్ స్టోర్‌లు క్రోమా డాట్ కామ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది మరియు రాష్ట్రంలోని శక్తివంతమైన కమ్యూనిటీల నుండి అందుతున్న అద్భుతమైన స్పందన ద్వారా మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

సమస్యలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - నిడదవోలు : ఎంతోకాలంగా పరిష్కారం కాని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా సమస్య పరిష్కారానికి జగనన్న ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు అన్నారు. నిడదవోలు మండ లం స్థానిక శ్రీ కొత్తపల్లి శ్రీ రాములు కనకమ్మ లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ

సిఫారసులకు ప్రాధాన్యత ఇచ్చే వారని,టీడీపీ కార్యకర్తలకే లబ్ధి చేకూరేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధి తో పనిచేయాలనే లక్ష్యం దిశగా జగనన్న కు చెబుదాం, 1902 ద్వారా అర్జీలను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, డి ఆర్వో జి. నరసింహులు, ఆర్డీవో ఎస్. మల్లిబాబు , అధికారులు పి.జగదంబ, ఎస్ జి టి సత్య గోవింద్, ఏ. ముఖ లింగం, ఎన్ వి సత్యనారాయణ, కె. విజయ కుమారి, జీ. పరశురామ్, జిల్లా మండల, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.